# తాత్వికతను తెలిపేది.. రాజ్యాంగానికి గుండెలాంటిది



డీఎస్సీ, ప్రత్యేకం
పాలిటీ

**జూలై 3 తరువాయి**

- దేశ విభజన తర్వాత రాజ్యాంగ సభ సభ్యుల సంఖ్య 299
- రాజ్యాంగ సభలో అత్యధిక సభ్యులు జాతీయ కాంగ్రెస్‌కు చెందినవారు.
- బీఆర్ అంబేద్కర్ భారత జాతీయ కాంగ్రెస్‌కు చెందిన వారు కాదు.
- రాజ్యాంగ సభ సభ్యులను రాష్ట్రశాసన సభలు ఎన్నుకున్నాయి. స్వదేశీ రాజులు కూడా కొంద రిని నామినేట్ చేశారు.
- రాజ్యాంగ సభలో మహిళల సంఖ్య 15.
- కష్టాలు కన్నీళ్లు ఉన్నంతకాలం మన పని ఇంకా మిగిలే ఉంటుంది.
- రాజ్యాంగ ముగింపు సభలో బీఆర్ అంబేద్కర్ చేసిన ఉపన్యాసంలో ముఖ్యాంశాలు.

ఎ. 1950, జనవరి 26న వైరుధ్యాలతో కూడిన జీవనంలోకి ప్రవేశించ బోతున్నాం.
బి. రాజకీయాల్లో ఒక మనిషి ఒక ఓటు విలువ అనే సిద్ధాంతాన్ని ఆచరించబోతున్నాం.

- కానీ ఈ ఆర్థిక సామాజిక చట్రం కారణంగా ఒక మనిషి ఒక విలువ అనే సూత్రాన్ని అమలు చేయలేం.
- ఈ వైరుధ్యాలు ఎక్కువ కాలం కొనసాగితే రాజకీయ ప్రజాస్వామ్యం ముప్పులో పడుతుంది.

**రాజ్యాంగ సభ చర్చలు**

- బీఆర్ అంబేద్కర్ చైర్మన్‌గా ఏర్పడిన డ్రాఫ్టింగ్ కమిటీ చర్చ నిమిత్తం రాజ్యాంగ ముసాయిదా ప్రతిని విడుదల చేసింది.
- ఈ ప్రతిపై అన్ని అంశాలపై అనేకసార్లు చర్చ జరిగింది.
- అధిక శాతం సభ్యుల ఓట్ల ఆధారంగా అంతిమ నిర్ణయం తీసుకునేవారు.
- ముసాయిదా ప్రతికి 200పైగా సవరణలను పరిగణనలోకి తీసుకున్నారు.
- 3 సంవత్సరాల కాలంలో 114 రోజులు చర్చలు జరిగాయి. సభలో మాట్లాడిన ప్రతి అంశాన్ని నమోదు చేసి భద్రపరిచారు.
- బి.ఆర్ అంబేద్కర్ 1948లో రాజ్యాంగ ముసాయిదాను రాజ్యాంగ సభ ముందు ఉంచారు.

**భారత రాజ్యాంగ ప్రవేశిక-ప్రధాన రాజ్యాంగ భావనలు**

- భారత రాజ్యాంగం ప్రవేశికతో ప్రారంభమవుతుంది. ఇది రాజ్యాంగానికి ఉపోద్ఘాతం, పరిచయం వంటిది.
- భారత రాజ్యాంగ తాత్వికతను తెలిపేది ప్రవేశిక లేదా పీఠిక.
- ప్రవేశిక రాజ్యాంగానికి గుండె వంటిది. ఇది జాతీయ లక్ష్యాలను వివరిస్తుంది.

**రాజ్యాంగ ప్రవేశికలోని పదాలు -వివరణ**

**భారతదేశ ప్రజలమైన మేము..**

- భారతదేశంలోని ప్రజలు అంటే పెద్దలు, పిల్లలు అని అర్థం. ఇది భారత గణతంత్ర స్వభావాన్ని చాటుతుంది.
- 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభా 121 కోట్లు.
- ఈ రాజ్యాంగాన్ని ప్రజలు తమ ప్రతినిధుల ద్వారా రాసి చట్టంగా చేశారు.
- భారతదేశంలో 1652 భాషలున్నాయి. వీటిలో రాజ్యాంగం గుర్తించిన భాషలు 22

**సర్వసత్తాక**

- మన దేశం గురించి అంతర్గత, బహిర్గత నిర్ణయాలన్నీ మనమే తీసుకునే అధికారం కలిగి ఉండం. మనల్ని ఇతర దేశాలు ఆదేశించడానికి వీల్లేదు.
- ఇతర దేశాలతో మన దేశానికి ఉపయోగపడే విధంగా వాణిజ్య, విద్యా ఒప్పందాలు చేసుకోవచ్చు.
- బయట శక్తులు ఏవీ చట్టాలు రూపొందించలేవు.

**సామ్యవాదం**

- సంపదను అందరూ సమానంగా అనుభవించడం. ఎలాంటి వివక్ష లేకుండా అందరూ అన్ని సౌకర్యాలు సమానంగా పొందడం.
- అన్ని రకాల అసమానతలను తగ్గించడానికి, అంతం చేయడానికి దేశం కృషి చేస్తుంది.

**లౌకిక రాజ్యం**

- మత ప్రమేయం లేని రాజ్యం అన్ని మతాలకు సమాన గౌరవం, ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
- మత ప్రాతిపదికన ప్రభుత్వాలు ఏర్పడవు.
- ప్రభుత్వం ఏ ఒక్క మతానికి ప్రాధాన్యం ఇవ్వదు.
- పౌరులకు పూర్తి మత స్వేచ్ఛ ఉంటుంది.

**భారతదేశంలో గల మతాలు**

- హిందువులు 80%, క్రైస్తవులు 2%
- ముస్లింలు 13%
- సిక్కులు, బౌద్ధులు, జైనులు, ఏ మతాన్ని విశ్వసించనివారు కూడా భారతదేశంలో ఉన్నారు.
- భారతదేశంలో పుట్టిన మతాలు హిందూ, సిక్కు, జైన, బౌద్ధ మతాలు. వీటిలో బౌద్ధ మతం విదేశాలకు విస్తరించింది.

**ప్రజాస్వామిక రాజ్యం**

- ప్రజాస్వామ్యాన్ని అబ్రహం లింకన్ ఈ విధంగా నిర్వచించారు. 'ప్రజల యెక్క ప్రజల చేత, ప్రజల కోసం నడిచే ప్రభుత్వం'.
- ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు ప్రజలను పాలిస్తారు. దీన్నే ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం అంటారు. రాజులు, రాణులు లేకుండా పరిపాలన సాగుతుంది.(గణతంత్రం)
- ప్రజాప్రతినిధులు సాధారణ మెజారిటీ ద్వారా ఎన్నుకుంటారు.
- ప్రజల చేత ఏర్పడిన ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం అని అంటారు.
- మనం ఎన్నుకున్న నాయకులు చట్టాలు చేస్తారు.
- 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఇవ్వబడింది.
- చట్టాలు పార్లమెంటులో రూపొందించబడతాయి.
- పార్లమెంట్‌లో లోక్‌సభ, రాజ్యసభ ఉన్నాయి.
- లోక్‌సభలో 543 మంది సభ్యులున్నారు.

**గణతంత్రం**

- ఎన్నికైన వ్యక్తి దేశాధినేత అవుతాడు. రాజ్యంలోని రాజువలే వారసత్వంగా అధికారం రాదు.

**సమన్యాయం**

- ప్రజలందరికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కల్పించబడింది.
- అందరికీ ఒకే చట్టాలు, సమాన గౌరవం, సమాన హోదా, సమాన అవకాశాలు, హక్కులు కల్పించబడ్డాయి.
- అందరికీ నివాసం, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంది.
- ప్రతి పౌరునికి ఏం చెందాలి అనేది నిర్ణయించడంలో వాళ్లు పుట్టుక, నమ్మకాలు, సంపద, హోదాలను బట్టి వివక్ష చూపించరు.
- అన్యాయానికి గురైన ప్రజల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టవచ్చు.

**సమానత్వం**

- జాతి, కులం, మతం, భాష, నివాస ప్రాంతంతో సంబంధం లేకుండా ప్రజలందరికీ సమాన ప్రాతిపదికన అవకాశాలు, గౌరవం కల్పించాలి.
- మన రాజ్యాంగం అన్ని అంశాల్లో సమానతను ఇవ్వడం లేదు. కానీ అందరికి ఒకే హోదా ఉండేలా చూస్తుంది.
- దీని అర్థం ప్రతి ఒక్కరికీ ఒకే చట్టాలు వర్తిస్తాయి. అవకాశాల్లో సమానత్వానికి హామీ ఇస్తుంది.
- ఒక పదవికి ప్రత్యేక అర్హతలుండవలసి వస్తే అందరికీ సమానంగా అందుబాటులో ఉండేలా చేస్తారు.

**స్వేచ్ఛ**

- దేశ ప్రజలకు ఆలోచనల్లో భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల్లో భారత రాజ్యాంగం స్వేచ్ఛను కల్పించింది.
- భారత రాజ్యాంగం కల్పించిన కొన్ని స్వేచ్ఛలు-మాట్లాడే స్వేచ్ఛ, రాసే స్వేచ్ఛ సంచరించే స్వేచ్ఛ, నివాసముండే స్వేచ్ఛ, మత స్వేచ్ఛ
- వ్యక్తి గౌరవం- అందరికి సమాన గౌరవం రాజ్యాంగం కల్పించింది.
- దేశ సమైక్యత - మతాలు, భాష, సంస్కృతి ఏవైనా అందరూ కలిసి మెలిసి జీవించడం.
- సౌభ్రాతృత్వం-సోదరభావం, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల వలే మెలగాలి.
- తోటి పౌరులను పరాయి వారిగా భావించకుండా వారిని తక్కువ చేయకుండా ఉండాలి.

**ఆదేశిక సూత్రాలు**

- పీఠిక కాకుండా మన రాజ్యాంగంలో ప్రభుత్వ విధానానికి ఆదేశిక సూత్రాలు అనే విభాగం ఉంది.
- ఈ భాగం భారత ప్రభుత్వానికి కొన్ని నిర్దిష్ట కర్తవ్యాలను పేర్కొంది.

**ఉదా..** సార్వజనీన అక్షరాస్యత, విద్య, పర్యావరణ పరిరక్షణ, ఆదాయ అసమానతలను తగ్గించడం మొదలైనవి.

- ఈ సూత్రాలు ప్రభుత్వానికి మార్గదర్శకంగా ఉంటాయి. అయితే ప్రభుత్వాలు వీటిని అనుసరించడం లేదనిపించినప్పుడు మనం న్యాయస్థానంలో కేసులు వేయలేం.

**ప్రభుత్వ వ్యవస్థలు**

- పైన పేర్కొన్న విలువలు, ఆదర్శాలకు అనుగుణంగా దేశాన్ని పరిపాలించడానికి రాజ్యాంగం వ్యవస్థాగత ఏర్పాట్లను ప్రస్తావించింది. అవి
  ఎ. పార్లమెంటరీ ప్రభుత్వ విధానం
  బి. సమాఖ్య వ్యవస్థ
  సి. మూడు స్థాయిల్లో ప్రజాస్వామ్యం
  డి. రాజ్యాంగాన్ని కాపాడే స్వతంత్ర సంస్థలు

**పార్లమెంటరీ వ్యవస్థ విధానం**

- రాజ్యాంగం మనదేశంలో పార్లమెంటరీ ప్రభుత్వ విధానాన్ని ఏర్పాటు చేసింది. ప్రజా ప్రతినిధులతో కూడిన ప్రభుత్వం అమలు చేస్తుంది.
- పరిపాలనను ప్రధాని నేతృత్వంలో ఏర్పడిన మంత్రివర్గం (క్యాబినెట్) చేపడుతుంది. ప్రభుత్వం మొత్తానికి అధినేతగా రాష్ట్రపతి ఉంటాడు.

**సమాఖ్య వ్యవస్థ**

- భారతదేశం అనేక చిన్న రాష్ట్రాలతో ఏర్పడింది. అధికారాలు, విధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభజించారు.
- సైన్యం, రైల్వేలకు సంబంధించి చట్టాలు చేయడం, వాటిని అమలు పరచడం. కేంద్రం, పోలీసు, రోడ్డు, పాఠశాలలు వంటి అంశాల నిర్వహణ-రాష్ట్రం.
- కేంద్ర పార్లమెంట్‌లో లోక్‌సభ, రాజ్యసభ అనే రెండు సభలున్నాయి. లోక్‌సభ సభ్యులను, శాసన సభ్యులను ప్రజలు నేరుగా ఎన్నుకుంటారు.
- రాజ్యసభ సభ్యులను రాష్ట్ర శాసన సభలు ఎన్నుకుంటాయి.
- ఈ విధంగా చట్టాలు చేయడంలో రాష్ట్రాల పాత్ర కూడా కేంద్ర స్థాయిలో ఉంటుంది.
- మన దేశంలో ప్రజాస్వామ్యం మూడు స్థాయిల్లో ఉంది
- కేంద్ర స్థాయిలో-పార్లమెంటు
- రాష్ట్ర స్థాయిలో-రాష్ట్ర శాసన సభలు
- జిల్లా స్థాయిలో- పంచాయతీ రాజ్ వ్యవస్థ

**స్వతంత్ర రాజ్యాంగ సంస్థలు**

1. న్యాయ వ్యవస్థ- న్యాయస్థానాలు
2. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్- ప్రభుత్వ ఖాతాల పర్యవేక్షణ
3. ఎన్నికల సంఘం- స్వేచ్ఛగా ఎన్నికల నిర్వహణ

- ఇవి ప్రభుత్వంతో సంబంధం లేకుండా స్వతంత్రంగా పనిచేస్తూ రాష్ట్రపతికి నేరుగా నివేదిస్తాయి.
- ప్రస్తుత రాజ్యాంగం
- రాజ్యాంగం మారుతూ సజీవంగా ఉండే పత్రం. సమాజ మార్పులను, కోరికలను ప్రతిబింబించాలి.
- దానికి పవిత్రమైనది, స్థిరమైనదిగా మార్చడానికి వీలులేనిదిగా చూడలేం.
- చట్టాలను రాజ్యాంగంలోని అధికరణాలను సవరించడానికి అవకాశం కల్పించబడింది. వీటికే రాజ్యాంగ సవరణలు అని పేరు.
- రాజ్యాంగ అధికరణల సవరణను పార్లమెంటు మాత్రమే చేయాలి.
- 2011 నాటికి రాజ్యాంగానికి 97 సవరణలు చేశారు.

**రాజ్యాంగ మూల ప్రతిపై సంతకం చేసిన కొందరు ప్రముఖులు**

- జవహర్ లాల్ నెహ్రూ- ప్రధాని
- వల్లభాయ్ పటేల్- ఉప ప్రధాని
- జైరాం దాస్ దౌలత్ రాం- ఆహార వ్యవసాయ మంత్రి
- రాజకుమారి అమృత్ కౌర్- ఆరోగ్య మంత్రి
- జాన్ మథాయ్-ఆర్థిక మంత్రి
- జగ్జీవన్ రామ్- కార్మిక శాఖ మంత్రి
- చట్టం, న్యాయం-ఒక సన్నివేశ అధ్యయనం
- ప్రజలు, అన్యాయాలకు, భౌతిక దాడులకు గురైనప్పుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తారు.
- ఫిర్యాదులో కింది అంశాలుంటాయి.
- పోలీస్ స్టేషన్ అధికారి (ఎస్‌హెచ్‌వో)ని సంబోధిస్తూ ఫిర్యాదు రాయాలి
- ఫిర్యాదు వివరాలు
- నేరం జరిగిన తేదీ, సమయం, స్థలం
- ఏం జరిగింది?
- నిందితుడి పేరు, లింగం, చిరునామా

**సాక్షుల పేర్లు**

- విన్నపం (నిందితులను చట్టం ప్రకారం శిక్షించడం కోరడం, తెలిసి ఉంటే వర్తించే సెక్షన్‌ను సూచించాలి.)
- ఫిర్యాదుదారు సంతకం, చిరునామా ఇతర వివరాలు
- ఫిర్యాదులో ఇచ్చిన సమాచారం ప్రకారం పోలీస్ స్టేషన్‌లో రైటరు నివేదికను తయారు చేస్తాడు. దీనినే తొలి సమాచార నివేదిక (FIR) అంటారు
- FIRను స్టేషన్ హౌస్ ఆఫీసర్ (SHO) నమోదు చేస్తారు.
- FIR ఆధారంగా పోలీస్ స్టేషన్‌లోని రిజిస్టర్‌లో నేరం వివరాలను పొందుపర్చుతారు. ఎటువంటి రుసుం లేకుండా (FIR) ప్రతిని ఫిర్యాదు దారునికి ఇవ్వాలి.
- FIR దాఖలు చేసిన తర్వాత కేసును పరిశోధించి పరిష్కరించవలసిన బాధ్యత పోలీసులది.
- FIR రాసిన సమాచారాన్ని పెద్దగా చదివి వినిపించాలి. వివరాలు అన్నీ సరిగ్గా ఉంటే ఫిర్యాదుదారుడు దానిపై సంతకం చేయాలి.
- ఒకవేళ ఫిర్యాదు తీసుకోవడానికి SHO తిరస్కరిస్తే DSP లేదా మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేయాలి.

ఆంజనేయులు
ఫ్యాకల్టీ, ఏకేఆర్ స్టడీ సర్కిల్
వికారాబాద్

## విద్య, ఉద్యోగ సమాచారం

### సెయిల్‌లో...

**స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 249
- **పోస్టులు:** మేనేజ్‌మెంట్ ట్రెయినీ (టెక్నికల్)
- **విభాగాలు:** కెమికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, సీఎస్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఈఐ, మెకానికల్, మెటలర్జికల్ ఇంజినీరింగ్
- **అర్హతలు:** కనీసం 65 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్‌తోపాటు గేట్-2024 స్కోర్ సాధించి ఉండాలి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 25
- **వెబ్‌సైట్:** https://www.sail.co.in

### నేవీలో 10+2 క్యాడెట్ ఎంట్రీ...

**ఇండియన్ నేవీలో 10+2 (బీటెక్) క్యాడెట్ ఎంట్రీ స్కీం (పర్మినెంట్ కమిషన్) నోటిఫికేషన్ విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 40
- **పోస్టులు:** పర్మినెంట్ కమిషన్డ్ ఆఫీసర్ (ఎగ్జిక్యూటివ్ అండ్ టెక్నికల్ బ్రాంచ్)
- **అర్హతలు:** కనీసం 70 శాతం మార్కులతో ఇంటర్ (ఎంపీసీ)తో పాటు ఇంగ్లిష్‌లో కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత. జేఈఈ మెయిన్-2024 స్కోర్ ఆధారంగా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 20
- **వెబ్‌సైట్:** www.joinindiannavy.gov.in

### బెల్‌లో...

**హైదరాబాద్‌లోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 32
- **పోస్టులు:** ఇంజినీరింగ్ అసిస్టెంట్ ట్రెయినీ, టెక్నీషియన్ సీ, జూనియర్ అసిస్టెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 11
- **వెబ్‌సైట్:** https://bel-india.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- పోటీపరీక్షల ప్రత్యేకం : భారతీయ నాగరికత సురక్షా, డీఎస్సీ: సోషల్-హిస్టరీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# దేశంలో 'జీవన వీలునామా' నమోదు చేసిన మొదటి హైకోర్టు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. గనుల మంత్రిత్వ శాఖ ఏ నగరంలో గ్రానైట్, మార్బుల్ మైనింగ్ పై వర్క్‌షాప్‌ను నిర్వహించింది?
   1. బెంగళూరు
   2. పనాజీ 3. భువనేశ్వర్
   4. అహ్మదాబాద్
2. ఇటీవల ముంబైలో జరిగిన ఇంటర్నేషనల్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ సప్లయ్ చైన్ కాన్ఫరెన్స్ 2024కి ముఖ్య అతిథిగా ఎంపికైన భారతీయ క్రికెటర్ ఎవరు?
   1. సచిన్ టెండూల్కర్
   2. సౌరవ్ గంగూలీ
   3. రాహుల్ ద్రవిడ్
   4. మహేంద్రసింగ్ ధోని
3. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన (జీడీపీ) వృద్ధి శాతం ఎంత?
   1. 7.0% 2. 7.1%
   3. 7.2% 4. 7.5%
4. ఇటీవల, ఏ దేశం తన మొదటి అంతరిక్ష సంస్థను ప్రారంభించింది, 2045 నాటికి మార్స్ ల్యాండింగ్ చేయడానికి ప్లాన్ చేస్తుంది?
   1. నేపాల్ 2. స్పెయిన్
   3. నార్త్ కొరియా 4. సౌత్ కొరియా
5. ఏ గ్రహం గతంలో అనుకున్న దాని కంటే ఎక్కువ అగ్నిపర్వత క్రియాశీలత కలిగి ఉన్నట్టు కనిపిస్తుంది?
   1.జూపిటర్ 2. సాటర్న్
   3. మెర్క్యూరీ 4. వీనస్
6. ఏ దేశం మలేరియాకు వ్యతిరేకంగా పోరాడటానికి జన్యుపరంగా సవరించిన దోమలను విడుదల చేసింది?
   1. సొమాలియా 2. ఇథియోపియా
   3. జిబౌటీ 4. మడగాస్కర్
7. ఇటీవల వార్తల్లో కనిపించిన 'కె-9 వజ్ర' అంటే ఏమిటి?
   1.Self-Propelled Artillery System
   2.Nuclear Balistic Submarine
   3. 30 Printed Semi-Cryogenic Engine
   4. Asteroid
8. ఉగ్రవాద నిరోధంపై భారతదేశం, జపాన్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ 6వ సమావేశం ఎక్కడ జరిగింది?
   1. హైదరాబాద్ 2. న్యూఢిల్లీ
   3. చెన్నై 4. బెంగళూరు
9. రష్యాకు వ్యతిరేకంగా ఎన్ని నాటో దేశాలు 'డ్రోన్ వాల్' వ్యవస్థను నిర్మించాలని యోచిస్తున్నాయి?
   1. 4 2. 5 3. 7 4. 6
10. బెర్నాడిన్ బెజాడెన్ హౌట్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించింది. ఆమె ఏ దేశానికి చెందినవారు?
    1. న్యూజిలాండ్ 2. ఆస్ట్రేలియా
    3. జింబాంబ్వే 4. ఇంగ్లండ్
11. తన జీవిత బీమా వెంచర్స్ కెనరా, HSBC లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో 14.5 శాతం వాటాను తగ్గించే ప్రక్రియను ఏ బ్యాంక్ ఆమోదించింది?
    1. పంజాబ్ నేషనల్ బ్యాంక్
    2. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
    3. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
    4. కెనరా బ్యాంక్
12. ఇటీవల, స్క్రిప్స్ కప్ ట్రోఫీ USD 50,000 చెక్‌తో పాటు యూఎస్ నేషనల్ స్పెలింగ్ బీ చాంపియన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
    1. అరవింద్ మహంకాళీ
    2. సుకన్య రాయ్
    3. ఫైజన్ జాకీ 4. బృహత్ సోమ
13. 2024 'గ్లోబల్ డే ఆఫ్ పేరెంట్స్' థీమ్ ఏమిటి?
    1. The promise of playful parenting
    2. The joy of parenting
    3. The power of parenting
    4.The importance of parenting
14. 2024 మే లో ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా) నిబంధనను ఉల్లంఘించినందుకు మే 2024లో ఆర్‌బీఐ రూ.36.38 లక్షల జరిమానా విధించిన బ్యాంకు ఏది?
    1. డీబీఎస్ బ్యాంక్
    2. సిటీ బ్యాంక్
    3. హెచ్‌ఎస్‌బీసీ బ్యాంక్
    4. డ్యూచి బ్యాంక్
15. ఇటీవల బహుళ-జాతీయ విన్యాసం 'రెడ్ ఫ్లాగ్ 24'లో పాల్గొనడానికి భారత వైమానిక దళ బృందం ఏ ప్రదేశానికి చేరుకుంది?
    1. Wright patternson air force base-ohio
    2. Ramstein air base - Germany
    3. Eielson air force base- Alaska
    4. Anderson air force base- Guam



| సమాధానాలు | | | |
|---|---|---|---|
| 1.1 | 2.2 | 3.1 | 4.4 |
| 5.4 | 6.3 | 7.1 | 8.2 |
| 9.4 | 10.1 | 11.4 | 12.4 |
| 13.1 | 14.3 | 15.3 | |

1. కింది వాటిలో నిఫ్టీ న్యూ ఏజ్ ఆటోమోటివ్ ఇండెక్స్ అనే కొత్త నేపథ్య సూచికను ప్రారంభించింది ఏది?
   1. కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజ్
   2. మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజ్
   3. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్
   4. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్
2. తెలంగాణ రాష్ట్ర కొత్త గీతం ఏది?
   1. జయ జయహే తెలంగాణ
   2. జై తెలంగాణ
   3. జై బోలో తెలంగాణ 4. పైవన్నీ
3. ఇటీవల నేరాలకు పాల్పడిన అమెరికా మాజీ అధ్యక్షుడు ఎవరు?
   1. జేమ్స్ మొన్రే 2. ఆండ్రూ జాక్సన్
   3. డోనాల్డ్ ట్రంప్ 4. బిల్ క్లింటన్
4. గ్లోబల్ పేరెంట్స్ డే ప్రతి సంవత్సరం ఏ రోజున జరుపుకొంటారు?
   1. జూన్ 1 2. జూన్ 2
   3. జూన్ 3 4. జూన్ 4
5. 2024 జూన్‌లో విడుదల చేసిన ప్రభుత్వ డేటా ప్రకారం కేంద్ర ప్రభుత్వం 2023-24లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో ... .వద్ద ఆర్థిక లోటును కలిగి ఉంది?
   1) 5.4% 2) 5.6%
   3) 5.8% 4) 6.0%
6. బెట్టింగ్ ఉల్లంఘించినందుకు బ్రైడన్ కార్స్‌పై మూడు నెలల పాటు అన్ని క్రికెట్‌ల నుంచి నిషేధం విధించారు. అతను ఏ దేశానికి చెందినవాడు?
   1. ఇంగ్లండ్ 2. బంగ్లాదేశ్
   3. ఆస్ట్రేలియా 4. సౌత్ ఆఫ్రికా
7. 2024, మే 31న విడుదల చేసిన నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (NSO) ప్రకారం, 2023-24లో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు ఎంత?
   1) 7.2% 2) 7.5%
   3) 7.8% 4) 8.2%
8. ప్రపంచ పాల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏ రోజున జరుపుకొంటారు?
   1. జూన్ 1 2. జూన్ 2
   3. జూన్ 3 4. జూన్ 4
9. రవిశంకర్ ఏ దేశానికి తదుపరి భారత రాయబారిగా నియమితులయ్యారు?
   1. చైనా 2. రష్యా
   3. జోర్డాన్ 4. ఉక్రెయిన్
10. ఆర్‌బీఐ ఏ దేశం నుంచి 100 టన్నుల బంగారాన్ని భారతదేశానికి తిరిగి తీసుకువచ్చింది?
    1. ఫ్రాన్స్ 2. రష్యా
    3. యునైటెడ్ కింగ్‌డమ్ 4. ఆస్ట్రేలియా
11. పద్మశ్రీ అవార్డు గ్రహీత' మగుని చరణ్ కున్వర్' మరణించారు, అతను ఎవరు?
    1. ఆర్టిస్ట్ 2. పప్పెట్ ఆర్టిస్ట్
    3. సైంటిస్ట్ 4. యాక్టర్
12. దేశంలో 'జీవన వీలునామా' నమోదు చేసిన మొదటి హైకోర్టు?
    1. హర్యానా 2. కేరళ
    3. గోవా 4. మధ్యప్రదేశ్
13. యూఎన్ ఏ భారతీయ శాంతి పరిరక్షకుడికి మరణానంతరం డాగ్ హామర్స్కజోల్డ్ పతకాన్ని అందించింది?
    1. నాయక్ ధనుంజయ్ కుమార్ సింగ్
    2. అసుతోష్ సింగ్ రాణా
    3. దీపాంకర్ ప్రతీక్ యాదవ్
    4. వివేక్ రామ్ చౌదరీ
14. టీసీఎస్ కంపెనీ భారతదేశ మొదటి క్వాంటం డైమండ్ మైక్రోచిప్, ఇమేజర్‌ను అభివృద్ధి చేయడానికి ఏ ఐఐటీతో భాగస్వామ్యం కలిగి ఉంది?
    1. ఐఐటీ మద్రాస్ 2. ఐఐటీ బాంబే
    3. ఐఐటీ కాన్పూర్ 4. ఐఐటీ రూర్కీ
15. పొగాకు నియంత్రణకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎవరు నియమితులయ్యారు?
    1. సచిన్ టెండూల్కర్
    2. సునీల్ గవాస్కర్
    3. పి.వి. సింధు 4. ఎం.ఎస్ ధోని
16. పాఠశాల పాఠ్యాంశాల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను ఏ రాష్ట్రం ప్రవేశ పెట్టింది?
    1. తమిళనాడు 2. ఉత్తరప్రదేశ్
    3. మధ్యప్రదేశ్ 4. కేరళ
17. మాస్టర్ కార్డ్‌తో కలిసి ఎన్ఎఫ్‌సీ సౌండ్ బాక్స్‌ను ప్రారంభించినట్లు ఏ బ్యాంక్ ప్రకటించింది?
    1. ఐసీఐసీఐ బ్యాంక్
    2. ఐడీఎఫ్‌సీ బ్యాంక్
    3. యాక్సిస్ బ్యాంక్
    4. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్
18. హల్లా టోమస్ డోత్తిర్ ఏ దేశ అధ్యక్షుడిగా నియమితులయ్యారు?
    1. ఇస్‌లాండ్ 2. కువైట్
    3. ఇరాక్ 4. ఇరాన్
19. ఏ దేశంలో జరిగిన బాన్ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత క్రీడాకారిణి తన్వీశర్మ మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది?
    1. ఆస్ట్రేలియా 2. జర్మనీ
    3. స్పెయిన్ 4. న్యూజిలాండ్

| సమాధానాలు | | | |
|---|---|---|---|
| 1.4 | 2.1 | 3.3 | 4.1 |
| 5.2 | 6.1 | 7.4 | 8.1 |
| 9.4 | 10.3 | 11.2 | 12.3 |
| 13.1 | 14.2 | 15.3 | 16.4 |
| 17.3 | 18.1 | 19.2 | |

1. 2004 జూన్‌లో తన తాజా సేకరణ 'ది గోల్డెన్ కృష్ణ'ని గ్రాండ్ ఓపెనింగ్ వేడుకలో ఎవరు ఆవిష్కరించారు?
   1. అమర్త్య సేన్
   2. అరవింద్ సుబ్రమణ్యం
   3. కృష్ణ కన్నయ్య
   4. డాక్టర్ మన్మోహన్ సింగ్
2. 2004, జూన్‌లో విదేశీ బ్రోకరేజ్ గోల్డ్‌మన్ సాచ్స్ ఈ క్యాలెండర్ సంవత్సరంలో భారతదేశ జీడీపీ వృద్ధి అంచనాను ఎన్ని బేసిస్ పాయింట్లతో 6.9 శాతానికి పెంచింది?
   1. 15 బేసిస్ పాయింట్స్
   2. 20 బేసిస్ పాయింట్స్
   3. 25 బేసిస్ పాయింట్స్
   4. 2 బేసిస్ పాయింట్స్
3. సుప్రీంకోర్టు తన జెండర్ సెన్సిటైజేషన్, అంతర్గత ఫిర్యాదుల కమిటీని పునర్నిర్మించింది. ఈ కమిటీకి ఎవరు అధ్యక్షత వహిస్తారు?
   1. జస్టిస్ శరద్ అరవింద్ బోబ్డే
   2. జస్టిస్ డి.వై చంద్రచూడ్
   3. జస్టిస్ బి.వి నాగరత్న
   4. జస్టిస్ హిమా కోహ్లి
4. ప్రపంచ సైడర్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏ రోజున నిర్వహిస్తారు?
   1. జూన్ 2 2. జూన్ 3
   3. జూన్ 4 4. జూన్ 5
5. ఇటీవల పదవీ విరమణ చేసిన ఐక్యరాజ్య సమితిలో భారతదేశపు మొదటి మహిళ శాశ్వత సమితిలో ప్రతినిధి పేరు ఏమిటి?
   1. నిరుపమా రావ్ 2. రుచిర కంబోజ్
   3. స్మిత సారంగి 4. తనుసింగ్
6. తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్ 2024లో భారత బృందం ఎన్ని పతకాలు సాధించింది?
   1. 5 2.6 3. 7 4. 8
7. 2024, జూన్‌లో విశేషమైన విజయాన్ని సాధించినందుకు వార్తల్లో కనిపించిన తన్వీ శర్మ కింది వాటిలో ఏ క్రీడతో సంబంధం కలిగి ఉంది?
   1. బ్యాడ్మింటన్ 2. టెన్నిస్
   3. హాకి 4. ఫుట్‌బాల్
8. తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్ 2024లో జావెలిన్ త్రో లో 81.58 మీటర్ల దూరం సంధించి బంగారు పతకాన్ని ఎవరు గెలుచుకున్నారు?
   1. నీరజ్‌చోప్రా 2. డి.పి మను
   3. రోహిత్ యాదవ్
   4. కిశోర్ కుమార్
9. అంతర్జాతీయ క్రికెట్ మండలి 2024 టీ 20 ప్రపంచ కప్‌లో విజేతలు కనీసం \$2.45 మిలియన్‌లతో రికార్డు బహుమతిని ప్రకటించింది?
   1) \$10.25 2) \$11.25
   3) \$12.25 4) \$13.25
10. క్లాడియా షీన్‌బాయ్ ఏ దేశానికి మొదటి మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు?
    1. గుటేమలా 2. బ్రెజిల్
    3. మెక్సికో 4. బెలారస్
11. బయోఫోర్టిఫైడ్ స్టేపుల్స్ బ్రాండ్ గ్రీన్ డేస్ బెటర్ న్యూట్రిషన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎవరు నియమితులయ్యారు?
    1. సచిన్ టెండూల్కర్
    2. ప్రకాశ్ పదుకొణె
    3. సానియా మీర్జా
    4. పి.వి సింధు
12. 2023 UEFA చాంపియన్‌షిప్స్ లీగ్‌ని 15వ సారి గెలుచుకున్న జట్టు ఏది?
    1. లా లిగా 2. రియల్ మాడ్రిడ్
    3. ఏఐ నస్సర్ 4. మాంచెస్టర్ సిటీ

| సమాధానాలు | | | |
|---|---|---|---|
| 1.3 | 2.2 | 3.3 | 4.2 |
| 5.2 | 6.3 | 7.1 | 8.2 |
| 9.2 | 10.3 | 11.4 | 12.2 |



సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639